



ఎండిపోయిన వేరుశనగ పంటను తొలగిస్తున్న కౌలురైతు నాగరాజప్ప

దున్నేస్తున్నారు..!

ప్రజాశక్తి మడకశిర

నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు ప్రధానంగా సాగుచేసిన వేరుశనగ పంటను విధిలేని పరిస్థితిలో తొలగిస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో వేరుశనగ ప్రధాన పంట. ఈ ఏడాది ఖరీఫ్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాలలో 15876 హెక్టార్లలో వేరుశనగ పంటను రైతులు సాగు చేశారు. మడకశిర మండలంలో 1846 హెక్టార్లు, రొళ్ల మండలంలో 4002, గుడిబండ మండలంలో 4600, అమరాపురం మండలంలో 2170 హెక్టార్లు, ఆగళి మండలంలో 3256 హెక్టార్లలో రైతులు వేరుశనగ పంటను సాగు చేశారు. అయితే పంట సాగు చేసినప్పటి నుండి ఇప్పటివరకు నెలకొన్న వర్షాభావ పరిస్థితుల మూలంగా పంట ఎండిపోతోంది. పలువురురైతులు కౌలుకు భూమికి తీసుకొని పంటను సాగు చేశారు. వేరుశనగ పంట నష్టపోతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం పంట పొలంలోనే ఎండిపోతుండటంతో విధిలేని పరిస్థితిలో పశుగ్రాసమైనా దక్కుతుందన్న ఆశతో పంటను తొలగిస్తున్నామని చెబుతున్నారు. పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

పూర్తిగా నష్టపోయా




మూడు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వేరుశనగ పంట సాగు చేశా. దాదాపు 50వేల దాకా పెట్టుబడి పెట్టా. పంట సాగుకు ప్రయివేటు వ్యక్తుల నుంచి వడ్డీకి అప్పుతెచ్చి పంటసాగు చేశా. వర్షాభావ పరిస్థితుల వల్ల పంట పూర్తిగా ఎండిపోయింది. ఒక్క పైసా కూడా తిరిగి వచ్చే పరిస్థితి కన్పించలేదు. కనీసం పశు గ్రాసమైన వస్తుందనే ఉద్దేశంతో వంటను తొలగిస్తున్నా. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి.

నాగరాజప్ప
రైతు మడకశిర

పుట్టపర్తి ఫ్యాన్‌లో మూడు రెక్కలాట



ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్ల సమయంలో రచ్చ
పర్యటన రద్దుతో ఎవరికి వారుగా మౌనం
అయోమయంలో పార్టీ శ్రేణులు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పుట్టపర్తి వైసిపిలో ముగ్గురు నేతల మధ్య మూడు రెక్కలాట నడుస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సీటు దక్కించుకునేందుకు ఎవరికి వారుగా పావులు కదుపుతుండటం గమనార్హం. ఈ క్రమంలో నాయకుల మధ్య విభేదాలు పొడచూపుతుండటం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమూ అవుతోంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఖరారై, తరువాత రద్దయింది. రద్దవకముందు ఏర్పాట్ల పరిశీలనకు ముఖ్య నేత ఒకరు పుట్టపర్తికి విచ్చేశారు. ఆ సమయంలో ఆయన ముందు కూడా అసంతృప్తి నేతలు తమ వాదనలను బలంగా వినిపించినట్టు వైసిపిలో చర్చ నడుస్తోంది.సిట్టింగు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి వ్యతిరేకంగా ఇద్దరు నాయకులు ఫిర్యాదులు సైతం చేసినట్టు తెలుస్తోంది. అందుకు ప్రతిగా శ్రీధర్‌రెడ్డి కూడా స్పందించడంతో ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఈ గ్రూపు విభేదాలు రచ్చకెక్కుతాయా అన్న విధంగా సాగినట్టు కూడా పార్టీ వర్గాల్లో చర్చ నడిచింది. అదే సమయంలో ముఖ్యమంత్రి పర్యటనలో మార్పు జరిగింది. సిఎం పర్యటన పుట్టపర్తి నుంచి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు మారింది. ఈ గొడవల నేపథ్యంలో మార్పు జరిగిందన్న ప్రచారమూ పార్టీలో చర్చ జరుగుతుండటం గమనార్హం. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థిత్వాల కోసమే ఈ పోటీ నడుస్తోంది. ఇప్పటికే సిట్టింగు ఎమ్మెల్యేగానున్న శ్రీధర్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు రాజకీయరంగ ప్రవేశం చేసి పుట్టపర్తి స్థానాన్ని దక్కించుకున్నారు. తొలి ప్రయత్నంలోనే వైసిపి తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే ఆయనపై అనేక విమర్శలు, ఆరోపణలూ ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఆయన సంస్థలకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ స్థానం మార్పు జరుగుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఆయన తిరిగి పోటీకి ఉండేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. మార్పు ప్రచారం నేపథ్యంలో మరో ఇద్దరు నాయకులు రంగంలోకి దిగారు. మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి తనయుడు పాముదుర్తి ఇంద్రజిత్‌రెడ్డి ఉన్నారు. గతంలో ఆయన తండ్రి రవీంద్రారెడ్డి ఈ నియోజకవర్గంలో అంటే పుట్టపర్తి కంటే ముందు నల్లమాడ నియోజకవర్గంగానున్న సమయంలో పట్టుండేది. ఆయన మరణం తరువాత నుంచి ఆయన కుమారుడు కొంత దూరంగానున్నట్టు కనిపించినా తిరిగి ఆయన రంగంలోకి దిగేందుకు ప్రత్నిస్తున్నట్టు ప్రచారం నడుస్తోంది. ఇక సోమశేఖర్‌రెడ్డి 2014 ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 2019లో ఆయన కాకుండా శ్రీధర్‌రెడ్డికి అవకాశం దక్కింది. అయితే ఇప్పుడు ఆయన కూడా మరోమారు రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఇక్కడ ముగ్గురి మధ్య తీవ్రమైన పోటీ నెలకొనడమే కాకుండా విభేదాలు నెలకొంటున్నాయి. ముగ్గురు మూడు రకాలుగా ప్రయత్నాలు చేసుకునే క్రమంలో పార్టీ కార్యకర్తలో కొంత గందరగోళం, అయోమయయం నెలకొంటోంది. దీన్ని సర్దుబాటును అధినాయకత్వం ఏ విధంగా చేస్తుందోనన్నది ఆసక్తికరంగా మారింది. కొత్తగా జిల్లా కేంద్రమూ అయిన పుట్టపర్తి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా జరగాల్సి ఉంది. రాబోయే రోజుల్లో రాజకీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగానూ పుట్టపర్తి ఉండనుంది. ఈ క్రమంలో ఇక్కడ ఎవరికి వైసిపి అధిష్టానం ప్రాధాన్యత కల్పించి వచ్చే ఎన్నికల బరిలో దింపుతుందన్నదీ ఆసక్తికరంగా మారింది.







ధర్మవరం పట్టుచీరలకు కేంద్రం అవార్డు

జౌళిశాఖ ఏడీ రమేష్‌బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఒక జిల్లా ఒక ఉత్పత్తి పథకం కింద ఇచ్చే అవార్డులకు గాను మొదటి దశ కింద కేంద్ర ప్రభుత్వం ధర్మవరం పట్టుచీరలను అవార్డుకు ఎంపిక చేసిందని జౌళి శాఖ ఏడీ రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని అన్ని ప్రాంతాలను అభివద్ధి చేయాలన్న ఆకాంక్షతో ఒక జిల్లా ఒక ఉత్పత్తి పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ధర్మవరం మున్సిపల్ ఆఫీస్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ఇన్వెస్ట్ ఇండియా సంస్థ ప్రతినిధి హరి ప్రీత్ సింగ్ పాల్గొంటారన్నారు. క్లస్టర్ సభ్యులు, చేనేత కార్మికులతోనూ ఆయన సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. చేనేత పట్టు చీరల ఉత్పత్తి కేంద్రాలను, డయింగ్ యూనిట్లను పరిశీలిస్తారన్నారు. మధ్యాహ్నం ధర్మవరం, సోమందేపల్లిలోని వీవర్స్ కాలనీలను సందర్శిస్తారని ఆయన చెప్పారు.



కలెక్టర్‌తో ఇన్వెస్ట్ ఇండియా సంస్థ ప్రతినిధి

కలెక్టర్ ను కలిసిన ఇన్వెస్ట్ ఇండియా సంస్థ ప్రతినిధి

ఇన్వెస్ట్ ఇండియా సంస్థ ప్రతినిధి హరి ప్రీత్ సింగ్ ఆదివారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ధర్మవరంలో జరిగే సమావేశానికి ఆయన హాజరు కానున్నారు. ఆయనకు స్థానిక ఆర్డీవో భాగ్యరేఖ, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు.

రెడ్డి జెఎసి సమావేశం

ప్రజాశక్తి-హిందూపురం

2019 ఎన్నికల సమయంలో రెడ్డి జెఎసితో పాటు రెడ్లు వైసిపి అధికారంలోకి రావాలని ఎంతో శ్రమించారు. అయితే 2024 ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అదే రెడ్లు, రెడ్డి జెఎసి నాయకులు సమావేశాలు ఏర్నాటు చేసుకుని అధికార వైసిపికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నారు. దీనికి నిదర్శనం ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని పోచనపల్లి వద్ద రెడ్డి జెఎసి నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించడమే. ఈ సమావేశానికి రెడ్డి జెఎసి నాయకులతో పాటు ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన నిరుపేదలకు 'కళ్యాణ లక్ష్మి' పథకం అమలు చేయాలన్న విషయాన్ని ప్రభుత్వానికి పోరాటాల ద్వారా తెలియజేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీంతో రాజకీయాల్లో రెడ్ల ఉన్నతిని చాటుకోవడానికి అందరూ ఒకటిగా పోరాటాలు చేయాలని వారు తీర్మానం చేసినట్లు విశ్వసనీయ సమచారం. అయితే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రెడ్ల రహస్య సమావేశం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

గ్రామస్వరాజ్య స్థాపనకు సిఎం జగన్ కృషి

ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-తలుపుల

మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఓబుళరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం భవనాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. జగన్ పాదయాత్ర లో చేసిన వాగ్దానాల మేరకు అధికారం చేపట్టిన వేంటనే వాటిని ప్రణాళిక ప్రకారం ప్రజలకు చేర వేసేందుకు చేసిన ఆలోచనే గ్రామ సచివాలయ వ్యవస్థ అన్నారు. దీని ద్వారా 4 లక్షల మందికి పైగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ ఇంటి వద్దకే వాలంటీర్లు ద్వారా అందజేస్తు న్నారన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాల నుంచి సేద్యపు పరికరాలు, క్రిమి సంహారక మందులు, పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసే ప్రక్రియ వరకు అన్నీ కూడా రైతు భరోసా కేంద్రంలోనే ఏర్పాటు చేశార న్నారు. నాలుగున్నరేళ్లలో 98.55 శాతం పైచిలుకు హామీలను అమలు చేయడమే కాకుండా, ప్రజల అవసరాల ను గుర్తించి అమలుపరిచిన ఏకైక సిఎం జగన్ అన్నారు. దేశంలోనే ఎపిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. ఇంతటి అభివద్ధిని చూసి ఓర్వలేని దుష్ట శక్తులు జగన్‌పై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. గతంలో చంద్రబాబు అధికారం అడ్డం పెట్టుకొని చేసిన అరాచకాలకు నేడు జైలు పాలయ్యారన్నారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, తదితరులు

కాంగ్రెస్ 'పల్లెబాట'

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో 'పల్లె బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బాలాజీ మనోహర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకి రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు రూ. 3వేల భృతి అందిస్తామన్నారు. కార్యక్రమంలో నరసింహప్ప, రమేష్, నందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సీనియర్ మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-హిందూపురం

జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ మహిళా జట్టును ఆదివారం ఎంపిక చేశారు. స్థానిక ఎంజిఎం క్రీడా మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ప్రతిభ కనబరచిన 20 మంది క్రీడాకారులతో జట్టును ఎంపిక చేసినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ తెలిపారు. జిల్లా జట్టు ఎపి ఎఫ్ఎ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, త్వరలోనే తేదీలను ప్రకటిస్తారన్నారు. కార్యక్రమంలో కోశాధికారి శేఖర్, ఈసి మెంబర్లు ఆజాద్, వినయ్‌కృష్ణ, వివేకానంద మిలీనియం కరస్పాండెంట్ బైసాని రామ్ ప్రసాద్, పిడిలు లోక్‌నాథ్, రామాంజి, ప్రకాష్, రాజు, కదిరప్ప, సీనియర్ క్రీడాకారులు మహమ్మద్ పాల్గొన్నారు.

మహిళా జట్టు : విజయవాణి, సాయిలత, ఆయిషా, దివ్యశ్రీ, ఇందు, సుశీల, శృతి, లక్ష్మీదేవి, మౌనిక, మేఘన, త్రిష, ముఖీనా, విద్యశ్రీ, దీక్షిత, దివ్య, అలంకిత, శిల్ప, సానియా, పూజిత, గీత.


పెన్నానదిపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజలందరికీ సౌకర్యంగా వంతెన నిర్మాణం చేపడుతామని నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త, ఇన్‌ఛార్జి దీపిక వేణురెడ్డి పేర్కొన్నారు. కిరికెర నుంచి నక్కలపల్లి వెళ్లే దారిలో పెన్నా నది వంతెన నిర్మాణానికి ఆదివారం ఆమె భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వంతెన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో సిఎం జగన్‌కు వివరించగా స్పందించిన ఆయన వెంటనే రూ.1.2 కోట్లు మంజూరు చేశారన్నారు. దీంతో అందరికీ ఉపయోగపడేటా నూతన వంతెన నిర్మాణం చేపడుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, సర్పంచులు భాగ్యమ్మమూర్తి, ఆనంద్, దేవచాజ్, ఎంపిటిసి ధనుంజయరెడ్డి, మండల కన్వీనర్ రాము, కో ఆప్షన్ మెంబర్ చాంద్ బాషా, ఉప సర్పంచి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న దీపిక వేణు రెడ్డి, తదితరులు



తమ సమస్యను వివరిస్తున్న దంపతులు

తనయుడి వేధింపులు తాళలేక తల్లిదండ్రుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న దంపతులు కన్న కొడుకు వేధింపులు తాళలేక ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. అందుకు సంబందించిన వివరాలు... టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న నాగరాజు, పార్వతమ్మ దంపతుల కుమారుడు గిరీష్ మడకశిర మండల పరిధిలోని రాళ్లపల్లిలో తపాలశాఖలో పనిచేస్తున్నాడు. గిరీష్, ఆయన భార్య నాగసింధుతో హిందూపురంలోని అత్తారింటిలో నివాసమున్నాడు. ఈనేపథ్యలో గిరీష్ తమ సొంతింటి విషయంలో తండ్రి,తల్లితో తరచూ గొడప పడుతుండేవాడు. కుమారుడి వేధింపులు తాళలేక నాగరాజు, పార్వతమ్మ తమ ఇంట్లో ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించారు విషయం తెలుసుకున్న ఇరుగు పొరుగు వారు వెంటనే పోలీసులకు సమచారం ఇవ్వడం విషయం బయటకు వచ్చింది. ఈ సందర్బంగా ఆ దంపతులు మాట్లాడుతు తాము కష్టపడి ఆస్తిని సంపాదించుకున్నామని దీంతో పాటు తమ కుమారుడిని కూడా ఉన్నత చదువులు చదివించామన్నారు. తాము సంపాదించిన ఇంటిని ఖాళీ చేయాలని తన కుమారుడు వేధిస్తున్నాడని వాపోయారు. ఈ విషయలో న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించామన్నారు. అయితే వారు న్యాయం చేయలేదన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లామన్నారు. ఆ సమయంలో తన కుమారిడిని అధికారులు హెచ్చరించారన్నారు. కొన్ని రోజుల అనంతరం తిరిగి వేధించడం ప్రారంభించాడన్నారు. కుమారుడు, కోడలు ఇద్దరు కలిసి వృద్దాప్యంలో ఉన్న తమను వేధిస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు, చివరకు పోలీసులు న్యాయం చేస్తామని చెప్పి టూటౌన్ స్టేషన్‌కు వారిని తీసుకెళ్లారు. స్టేషన్‌లో వృద్ద దంపతులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

శ్రీ సత్య సాయి జిల్లా ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత పది సంవత్సరాల నుండి పండ్ల తోటల పెంపకానికి రైతులు ఆసక్తి చూపుతున్నారనివీరికి ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహాలు ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్నామనిశ్రీ సత్య సాయి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. గతంలో తీవ్ర వర్షాభావం ప్రభావంతో రైతులు పండ్ల తోటలు ఎండిపోయి నష్టపోయారని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి జిల్లాలో బాగా వర్షాలు కురిసాయని ఈ ఏడు వర్షభావ పరిస్థితులతో పండ్ల తోటలు దెబ్బతింటున్నాయని చెప్పారు. పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తోందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈమేరకు ఆయన ఆదివారం ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను వివరించారు.

ప్రశ్న: పండ్ల తోటల పెంపకంలో రైతులు ఎలాంటి ఆసక్తి చూపుతున్నారు?

జవాబు : తరచూ అతివృష్టి అనావృష్టి పరిస్థితుల వల్ల రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో వారు పండ్ల తోట పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పండ్ల తోటలో పెంపకానికి ప్రోత్సాహాలు ఇస్తోంది. ఉపాధి హామీ పథకం క్రింద పండ్లతోటల పెంపకం చేసే రైతులకు మొక్కలు నాటే దశలో గుంతలు తీయడానికి, మొక్కల సంరక్షణకు మొక్కలు నాటిన నాటి నుండి మూడు సంవత్సరాలు పాటు ఉపాధి



హామీ పథకం కింద బిల్లులు మంజూరు చేసి రైతులకు ప్రోత్సాహం అందిస్తోంది.

ప్ర : పండ్ల తోటల పెంపకంలో ప్రభుత్వం రైతులకు ఎలాంటి ప్రోత్సాహాలు అందిస్తోంది ?

జ : పండ్ల తోటలు పెంచే రైతులకు ప్రభుత్వం ఎన్నో రకాల ప్రోత్సాహాలను అందిస్తోంది. వాటిలో ముఖ్యంగా బోరు బావులు తవ్వించడం. రైతులకు డ్రైలాండ్ హార్టికల్చర్ ద్వారా మామిడి మొక్కలు అందించి వాటిని పెంచడానికి ఎరువులను నీటిని అందించడానికి మూడు సంవత్సరాలకు ఎకరాకు రూ. 13,193, రాయితీ అందిస్తోంది. బోరు బావులు ఉన్న రైతులకు చీని చెట్ల పెంపకానికి నూ. 1,07,459 రాయితీ అందిస్తోంది. సీతాఫలం, జామ, కొబ్బరి, సపోటా తదితర పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం విరివిగా రాయితీలను అందిస్తోంది.

ప్ర : ఏయే పండ్ల తోటలకు నష్టపరిహారం అందిస్తున్నారు ?

జ : శ్రీ సత్య సాయి జిల్లాలో 2022 సంవత్సరంలో భారీ వర్షాలు రావటంతో పండ్లతోటలు పెంపకం చేసిన రైతులు నష్టపోయారు. 255 హెక్టార్లలో పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. 316 మంది రైతులు నష్టపోయారు. అత్యధికంగా టమోటా రైతులకు భారీ నష్టం వాటిల్లింది. శ్రీ సత్య జిల్లా వ్యాప్తంగా 110 హెక్టర్లలో టమోటా పంట నాశనమైంది. బొప్పాయి పంటకు హెక్టార్‌కు రూ.15వేలు, అరటికి రూ.25 వేలు, మామిడికి రూ.20 వేలు, నారింజ, జామ, చీనీ పండ్లకు, కాయగూరల పంటలకు రూ. 15వేలు, కొత్తిమీర పంటకు 75 వేల రూపాయలు నష్టపరిహారం మంజూరైంది.

ప్ర : పండ్ల తోటల పెంపకం దారుల నష్ట నివారణ చర్యలు ఏవి?

జ : గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు శ్రీ సత్య సాయి జిల్లాలో పండ్ల తోటల పెంపకం దారులకు అపార నష్టం వాటిల్లింది, ఉద్యానవన పంటలతో పాటు కాయగూరలు ఆకుకూరలు పండించే రైతులు నష్టపోయారు. ప్రాథమిక అంచనా ప్రకారం పంట నష్ట నివేదికను, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో 33శాతం పంట నష్టపోయిన రైతులకు గుర్తించగా వారికి నష్టపరిహారం అందజేశాం.

ప్ర : గత ఐదు సంవత్సరాల నుండి పండ్ల తోటల వలన నష్టపోయిన రైతులను ఏ విధంగా ఆదుకుంటున్నారు ?

జ : పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతి సంవత్సరం నివేదికలను ప్రభుత్వానికి అందిస్తున్నాం. గత నాలుగు సంవత్సరాల నుండి పండ్ల తోటల నష్టానికి నష్టపరిహారం అందించాం. క్షేత్రస్థాయిలో అధికారులు పంట నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం నివేదిక అందజేస్తున్నారు. దానిని పరిగణలోకి తీసుకొని వారికి పంట నష్టపరిహారం అందిస్తున్నాం. వీటికి తోడు పండ్ల తోటల పెంచే రైతులకు డ్రిప్పులు, పైపులు ,స్ప్రింకర్లు, స్ప్రేయర్లు తదితర పరికరాలను 90శాతం సబ్సిడీ ధరలకు అందిస్తున్నాం. ఈ ఏడాది శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా రైతులకు స్ప్రింకర్లు, పైపులు విరివిగా అందజేశాం.



జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్

ప్రజాశక్తి
www.prajasakti.com



వైద్య శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ దినకర్

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మడకశిర : డాక్టర్ దినకర్ తన తండ్రి నరసింహప్ప జ్ఞాపకార్థం అమరాపురంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో డాక్టర్ దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 106 మందికి కంటి పరీక్షలు చేసి 38 మందిని లేసర్ కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి సంధ్యాల శాంతి రామ్ ఆసుపత్రికి పంపించారు. 59 మందికి ఈసీజీ, 2డి ఎకో గుండె పరీక్షలు నిర్వహించి ముగ్గురిని గుండె శస్త్ర చికిత్సకు సిఫారసు చేశారు. 46 మంది చిన్న పిల్లలకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వైసిపిలో పలువురి చేరిక

మడకశిర రూరల్ : మండల పరిధిలోని హై పల్లి గ్రామ పంచాయతీ హైపల్లి, కోడిపల్లి గ్రామాలకు చెందిన 20 టిడిపి కుటుంబాలు ఆదివారం పట్టణంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి విజయం కోసం సైనికుల వలె పని చేయాలని సూచించారు.

నేడు 'స్పందన'

పుట్టపర్తి అర్బన్ : ప్రతి వారం నిర్వహించే 'స్పందన'ను కలెక్టరేట్‌లో సోమవారం యథావిధిగా నిర్వహిస్తామని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ స్థాయిలో కూడా 'స్పందన' ఉంటుందన్నారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ


రొద్దం : ఎస్ఐగా వలిబాషా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నల్లమాడ ఎస్ఐగా పని చేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. మండల పరిధిలోని ఎం.కొత్తపల్లి సర్పంచి నాగరాజు, పెద్దకోడిపల్లి నాగప్ప, చిన్న వీరన్న, చిన్నమంతరం తిమ్మయ్య, వెంకటరాముడు, తదితరులు ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్ఐ వలిబాషాను అభినందిస్తున్న నాయకులు

టిడిపిలో పలువురి చేరిక

మడకశిర : మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలో ఆదివారం వైసిపి నాయకులు కరియన్న, డొడ్డయ్య, కె.కామన్న, నాగన్న, టి.తిప్పేస్వామి, చౌడప్ప, సుధాకర్, రమేష్, నాగభూషణం, సోము, హనుమంతు, నరసింహప్ప, హనుమంతరాయరప్ప, రమేష్, శ్రీరామ్, శివ, లక్ష్మీనారాయణ, అశోక్, గురు, మైలారప్ప, నింగప్ప, నాగరాజు, రమేష్, కాంత, వెంకటేష్, హనుమంత, జయన్న, అశ్వత్థప్ప, రామకృష్ణ, నరసింహమూర్తి, తదితరులు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. వారికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, పరిశీలకులు పులివెందుల పార్థసారథిరెడ్డి టిడిపి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కన్నా, నాగరాజు, భీమప్ప, గోపాల్, రఘురాం, జయప్ప, రమేష్, హనుమంతగౌడ, తదితరులు పాల్గొన్నారు.



గుండుమల సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

దేశానికి దశ, దిశ చూపిన మహనీయుడు కలాం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

దేశానికి దశ దిశ చూపిన మహనీయుడు అబ్దుల్ కలాం అని విశ్వ భారతి స్కూల్ ఛైర్మన్ రిజ్వాన్‌బాషా కొనియాడారు. భావితరాలకు కలాం జీవితం ఆదర్శనీయమన్నారు. అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక కాలేజ్ సర్కిల్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కలాం జయంతి పురస్కరించుకుని అంతర్జాతీయ సమాజం నేడు అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. కలాం మాటలు, సూక్తులు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో : టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇర్షాద్ కలాం సేవలను కొనియాడారు. టిఎన్ఎస్ఎస్, ఐటిడిపి, టిడిపి నాయకులు అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇర్షాద్ మాట్లాడుతూ విద్యార్థులు కలాం బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అడ్డా మహేశ్,



అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వ భారతి స్కూల్ ఛైర్మన్ రిజ్వాన్‌బాషా

నాగేంద్ర, బాబు, ఎన్ఎస్‌కె హరి, వీరయ్య, దుర్గానగర్ ఆది, రామకృష్ణ, విజేత్, బాబాఫక్రుద్దీన్ మారుతి, నారాయణస్వామి, నరేశ్, పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక మూడు రోడ్ల కూడలిలో ఎద్దుల రాముడు ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ మక్బుల్‌బాషా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిరాడంబరంగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో కిషోర్, రామాంజి, బాబు, జాకీర్, అబ్బుల్లా, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి ఎస్ఐ రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రవిశంకర్ గురూజీ, కె.శ్రీనివాసులు, అబ్దుల్ కలాం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రఫూస్, ఎస్.షమీఉల్లా, శ్రీరాములు, నారాయణస్వామి, కిరణ్, ఏనుగుల ఇలియాజ్, టి.రామాంజనేయులు, నరసింహులు, ఎంఎన్.మూర్తి, ఇర్షాద్, నాగరాజు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో : వేదిక వ్యవస్థాపకులు, న్యాయవాది శివరామకృష్ణ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలాం దేశానికి, క్షిపణి రంగానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు రవికుమార్, సూరి, నరసింహులు, రామాంజి, మారుతి, కొళ్లప్ప, బాబు, మల్లికార్జున, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

'బాబు కోసం మేము' పాదయాత్ర

ప్రజాశక్తి-అమరాపురం

చంద్రబాబుకు మద్దతుగా ఆదివారం మండల పరిధిలోని బసవనపల్లి నుంచి హనుమంతునిపల్లి ఆంజనేయస్వామి దేవస్థానం వరకూ మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు పాదయాత్ర చేపట్టారు. హనుమంతునిపల్లిలో 10 కుటుంబాలు వైసిపిని వీడి ఈరన్న ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. అనంతరం ఈరన్న రంగప్పను పరామర్శించి రూ. 5వేలు అందజేశారు. ఈరన్న మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కోసం కుటుంబ జీవితాన్ని, వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి శ్రమించిన చంద్రబాబును సిఎం జగన్ అక్రమంగా జైలులో పెట్టించారని మండిపడ్డారు. కార్యక్రమంలో పాండురంగప్ప, తిమ్మేగౌడ్, ప్రభాకర్, తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, గౌడీరప్ప, వీరేష్, రాజప్ప, మల్లేష్, వీరేంద్ర, బసవరాజు, గోవిందప్పస్వామి, సోముల నాయక్, మంజునాథ్, శివలింగ, మూర్తి పాల్గొన్నారు.

కొత్తచెరువు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ తెలిపారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తచెరువు కొండమీద కాలనీలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ప్రజలకు వివరించారు.



'బాబుతో నేను' కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు సుబ్రహ్మణ్యం, కేశప్ప, మాధవి, నాగమణి, రాధా, తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : జైలులో చంద్రబాబు ఆరోగ్యం విషయంలో వెంటనే కోర్టు జోక్యం చేసుకుని నాణ్యమైన వైద్యం, సౌకర్యాలు కల్పించాలని మండల టిడిపి నాయకులు దండే గంగశేఖర్, షేక్ అజ్మతుల్లా, కెపి గంగిరెడ్డి కోరారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని చంద్రబాబు ఆరోగ్యంపై తప్పుడు సమాచారాన్ని బయటకు పంపుతున్నారని ఆరోపించారు. డాక్టర్ల రిపోర్టు కాకుండా సజ్జల ఇస్తున్న స్క్రిప్టును అధికారులు బులెటిన్‌లో విడుదల చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే వైసిపి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వారితో పాటు మద్దేపల్లి రవిప్రసాద్, పగడాల వేణుగోపాల్ రెడ్డి, గోపాలపురం నాగేష్ ఉన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం

ప్రజాశక్తి-బత్తలపల్లి

రామాయణం మహాకావ్యాన్ని సమాజానికి అందించిన వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఎంపి తలారి రంగయ్య, జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈదులముష్టూరు గ్రామంలో ఆదివారం వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటు కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బోయలు ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని,



వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించిన గిరిజమ్మ

ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి గోపాల్, నరసింహారెడ్డి, గుర్రం శ్రీనివాసరెడ్డి, జయరామిరెడ్డి, లాయర్ సూర్యప్రకాష్‌రావు, బోయ సంఘం జిల్లా అధ్యక్షులు సాంబశివ, అంబికా లక్ష్మీనారాయణ, అమరావతి ఆసుపత్రి ఎండి అండే ముత్యాలన్న, రవిచంద్ర, మద్దిలేటి, గోరంట్ల లక్ష్మీనారాయణ, కదిరి బంగారు కృష్ణమూర్తినాయర్, సేవా సంఘం కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురి చేరిక

కదిరి టౌన్ : జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవప్రసాద్ సమక్షంలో కదిరి పట్టణానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆయన ప్రజల కోసం పరితపించే తీరు నచ్చి పార్టీలో చేరామన్నా రు. వారికి భైరవ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు చలపతి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లోకేష్, పవన్‌కుమార్, సునీల్, నిరంజన్, రమణ, చైతు, బాబు, కుమార్ చేరారు. వారూ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు రవీంద్ర, అశ్వత్థకుమార్, నల్లచెరువు మండల కన్వీనర్ రవికుమార్, టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులు అంజిబా బు, ప్రతాప్, కార్యదర్శి నాగమణి, రాజేంద్రప్రసాద్, శ్రీనాథ్, భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

19న 'బెస్త' వివాహ పరిచయ వేదిక

పుట్టపర్తి క్రైమ్ : జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు జ్యోతి చంద్రశేఖర్ తెలిపారు. జ్యోతి చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో సంఘం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ వధూవరులు బయోడేటా, కార్డు సైజు ఫొటోను అప్లికేషన్‌కు జత చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధానాగార్జున, ట్రెజరర్ కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతిప్రసాద్, వెంకటేష్, దత్తశివ, జయసాయి, రాజశేఖర్, నరేష్, రవి, గురుశేఖర్, జ్యోతిబాబు, లవకుమార్, పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతో జబ్బులు దూరం

ప్రజాశక్తి-బత్తలపల్లి

చేతుల ద్వారానే అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చునని జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్‌రెడ్డి తెలిపారు. నేషనల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా ఆదివారం స్థానిక గ్రామ సచివాలయంలో చేతుల పరిశుభ్రంపై సర్పంచి అక్కిం కాశమ్మ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చేతుల ద్వారా మనం తినే ఆహారంలో క్రిమి కీటకాలు శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలు సృష్టించే ప్రమాదం ఉందన్నారు. చేతులు శుభ్రంగా ఉంచుకో వడం వల్ల సగం జబ్బులను నియంత్రించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసు లు, మండల కోఆర్డినేటర్ ఆదినారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి. ఆశా వర్కర్స్, వలంటీర్లు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెబ్ దాడులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఎస్పీ ఎస్వీ మాధవ్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ఆదివారం కూడా సెబ్ పోలీసుల దాడులు కొనసాగాయి. హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలో పెన్నా నది బ్రిడ్జి దగ్గర, పరిగి మండలంలో 1 ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 48 కర్నాటక మద్యం, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. కదిరి సెబ్ స్టేషన్ పరిధిలో యర్రదొడ్డి క్రాస్, కదిరి మండలం వద్ద 1 ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకొని అతడి నుంచి 20 కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో ఆంజనేయస్వామి గుడి దగ్గర పెనుకొండ మండలం వద్ద 1 ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకొని అతడి నుంచి కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు.

జెవివి ఆధ్వర్యంలో మూర్ఛ వైద్యశిబిరం

ప్రజాశక్తి-కదిరి అర్బన్

జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో మూర్ఛ వైద్య శిబిరం నిర్వహించగా గాలివీడు, మొలకలచెరువు, తంబళ్లపల్లి, పుట్టపర్తి ప్రాంతాల నుంచి 80 మంది హాజరయ్యారు. వారికి 3 నెలలకు సరిపడా మాత్రలను నామ మాత్ర ధరలకే పంపిణీ చేశారు. 2024 జనవరి 21న జరిగే తదుపరి వైద్య శిబిరానికి విజయవాడకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్.గోపాలం శివన్నారాయణ హాజరవుతారని నిర్వాహకులు, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసారెడ్డి తెలిపారు. శిబిరంలో సుబ్బారెడ్డి, డాక్టర్. మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

హిందూపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఉన్న అల్ హి లాల్ పాఠశాల ఆవరణలో మూర్ఛ వ్యాధి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డా. ఇటి రామ్మూర్తి వైద్యపరీక్షలు నిర్వహించి, రెండు నెలలకు మందులు పంపిణీ చేసి, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. శిబిరంలో వైద్యులు జెవివి నాయకులు అంజనరెడ్డి, జిఆర్ శ్రీనివాసులు, రామకృష్ణ, అతావుల్లా, నాగేంద్రాచారి, లక్ష్మీపతి, నాగరాజగుప్తా, ఉగ్రప్ప, సుబ్రమణ్య నాయక్, మంజునాథాచారి, బావుద్దీన్, ఉమామహేష్, చంద్రశేఖర్‌రెడ్డి, అబ్దుల్ హక్, పాల్గొన్నారు.

కస్తూరి రంగనాథస్వామి ఆలయానికి విరాళం

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని వానవోలు గ్రామంలో వెలసిన కస్తూరి రంగనాథస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం పెనుకొండకు చెందిన ఆదినారాయణరెడ్డి రూ. 50,116 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి సహాయ, సహకారాలు అందించాలని కమిటీ సభ్యులు, అర్చకులు కోరారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

తలుపుల : మండల పరిధిలోని ఓబుళరెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత ఆర్ఐ పాపిరెడ్డిని, టి.రెడ్డివారిపల్లికి చెందిన వైసిపి నాయకులు కొండారెడ్డిని ఆదివారం ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి వారి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

బుక్కపట్నం : మండల పరిధిలోని జానకంపల్లి గ్రామానికి చెందిన మల్లెల వెంకటేష్(57) ప్రమాదవశాత్తూ ఇంటి భవనం పైనుంచి పడి మృతి చెందాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. సోదరుడి పాత భవనాన్ని కూల్చి వేసే సమయంలో వెంకటేష్ ప్రమాద వశాత్తూ జారి పడడంతో బంధువులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ధర్మవరం టౌన్ : కుటుంబ కలహాల నేపథ్యంలో పట్టణంలోని గూడ్స్‌షెడ్ కొట్టాలకు చెందిన సుమిత్ర ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. పెద్దన్న, సుమిత్ర కూలి పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారి మధ్య చిన్న చిన్న కలహాలు చోటుచేసుకోవడంతో తీవ్ర మనస్థా పానికి గురైన సుమిత్ర ఇంట్లో కాలం చెల్లిన మాత్రలు మింగి అపస్మారక స్థితిలో పడి ఉంది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

హత్యకేసు నిందితుల అరెస్టు

ముదిగుబ్బ : మండల పరిధిలోని సిరిగారిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సిఐ యతీంద్ర తెలిపారు. సిఐ ఆదివారం పట్నం పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ నిందితుడు మీసాల రాజు సిరిగారిపల్లికి చెందిన మహిళ ధర్మవరంలో నివాసం ఉంటుండగా ఆమెపై నిత్యం అసత్య ఆరోపణలు చేస్తూ సిరిగారిపల్లిలో పరువు తీస్తున్నాడని కొందరు పెద్ద మనుషులు మందలించారు. వారిలో బాలాద్రిపై కక్ష పెంచుకున్న రాజు బండ రాయితో తలపై మోది హత్య చేశాడు. హత్యకు సహకరించిన ముగ్గురు జిలకర వేణు, భాగ్యలక్ష్మి, కోన వెంకటసుబ్బయ్యలను పట్నం పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు.

నాటుసారా బట్టీలు ధ్వంసం

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని నాయనకోట తండా గ్రామంలో తావ్రేనాయక్ ఇంటి వద్ద నాటుసారా తయారు చేస్తుండడంతో ఆదివారం ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి సిబ్బందితో వెళ్లి సారా తయారీ బట్టీలను ధ్వంసం చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ తావ్రే నాయక్ నుంచి 2 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామన్నా రు. అలాగే నాయనకోట తండా అడవిలో గాలించి 100 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశామన్నారు. నాయనకోటతండాలో గ్రామసభ ఏర్పాటు చేసి ఎవరైనా చట్ట విరుద్ధంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, కర్నాటక మద్యం అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐతో పాటు ఎఎస్ఐ కిషోర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాముడు, నరేష్, కోళ్ల ఆంజనేయులు, కోలా ఆంజనేయులు, ఆంజనేయులు, గంగోలి సదాశివారెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

చిలమత్తూరు : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చిలమత్తూరులో బయప్పకు చెందిన ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లోని సామగ్రి, దుస్తులు కాలి బూడిదయ్యాయి. ఇల్లు కూడా పాక్షికంగా దెబ్బతినడంతో రూ. 2 లక్షలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ప్రమాదం జరిగినప్పుడు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో మంటలు వ్యాపించడం తో స్థానికులు గుర్తించి విద్యుత్ సరఫరాను తొలగించి మంటలు ఆర్పారు. అప్పటికే ఇంట్లో వస్తువులు కాలిపోయాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

పొట్టకూటి కోసం వలస వెళ్లి గుండెపోటుతో మృతి

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని ఎం.కొత్తపల్లి గ్రామానికి చెందిన శివప్ప(55) పొట్టకూటి కోసం బెంగళూరుకు వలస వెళ్లి జీవనోపాధి పనులు చేసుకుంటుండగా శనివారం రాత్రి ఉన్నఫళంగా ఛాతిలో నొప్పి వచ్చి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో వీరికున్న కొద్దిపాటి పొలంలో అప్పులు చేసి పదుల సంఖ్యలో బోరుబావులు వేయించి అరకొరగా లభించిన నీటితో వ్యవసాయం చేయగా నష్టాలు రావడంతో వాటిని తీర్చడం కోసం కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరుకు వలస వెళ్లారు. శనివారం రాత్రి 9 గంటల సమయంలో భోజనం అనంతరం ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగానే మృతి చెందినట్లు భార్య నాగేశ్వరమ్మ, కుమారుడు కుళ్లాయప్ప తెలిపారు.

వైసిపి నేత మృతికి ఎమ్మెల్యే సంతాపం

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామనికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకుని ఆదివారం ఎమ్మెల్యే శంకరనారాయణ వారి నివాసం వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మడకశిర రూరల్ : మండల పరిధిలోని జిల్లాడకుంట వంక సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పోలీసులు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. దాడుల్లో ఎఎస్ఐ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది గుండెపోటుతో మృతి

కదిరి అర్బన్ : సీనియర్ న్యాయవాది చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన తెల్లవారు జామున ఛాతిలో నొప్పి వస్తుందని స్థానిక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అనంతపురం తరలించగా ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అతడి మిత్రబృందం తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డిది నల్లమాడ మండల పరిధిలోని పుల్లగూరలపల్లి స్వగ్రామం. న్యాయవాదిగా కదిరి పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందారు. అంత్యక్రియలు సోమవా రం పుల్లగూరల పల్లిలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



చంద్రశేఖర్‌రెడ్డి(ఫైల్‌ఫొటో)

బార్ అసోసియేషన్ సభ్యుల సంతాపం

కదిరి టౌన్ : కదిరి కోర్టులో రెండు దశాబ్దాలుగా సేవలందించి ప్రముఖ క్రిమినల్ లాయర్‌గా పేరుపొందిన చంద్రశేఖర్‌రెడ్డి మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, బార్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు నరసింహులు, గురులింగా స్వామి, పిడుగు రవీంద్రబాబు, ప్రసాద్‌రెడ్డి, చౌడప్ప, సుబ్బరాజు గుప్తా, నాగేంద్రరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన అనంతపురం ఎస్-ఎస్‌బిఎన్ కళాశాలలో చదివిన సమయంలో ఆర్ఎస్‌యుతో కలిసి పనిచేశాడు. కమ్యూనిస్టు భావజాలం కలిగిన న్యాయవాది.

టిడిపి ఆధ్వర్యంలో 'న్యాయానికి సంకెళ్లు'

ప్రజాశక్తి -పెనుకొండ

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో తెలుగుతమ్ముళ్లచేతులకు తాడు, రిబ్బను కట్టుకొని నిరసన తెలిపారు. పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలకు మంచి చేయడం ఓ సైకోకు నచ్చలేదన్నారు. నిజాయితీపై కక్షగట్టి న్యాయానికి సంకెళ్లు వేయించాడన్నారు. కార్యక్రమంలో నాయకులు కురుబ కృష్ణమూర్తి, రొద్దం నరసింహులు, కేశవయ్య, చిన్న వెంకటరా ముడు, చిన్నప్పయ్య, రఘువీరాచౌదరి, రామలింగ, బోయ నాగరాజు, లీలావతి, అనసూయమ్మ, గాయిత్రి పాల్గొన్నారు.

ఎపి అభివృద్ధి ప్రదాతకు సంకెళ్లా : సవితమ్మ

ఎపి అభివృద్ధి ప్రదాతకు సంకెళ్లా అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రమంచి వద్ద, కియా కార్ల కంపెనీ వద్ద న్యాయానికి సంకెళ్లా కార్యక్రమంలో భాగంగా చేతులకు తాళ్లు, రిబ్బన్లు, కట్టుకొని సంకెళ్లతో నిరసన తెలిపారు. సవితమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయలేక భౌతికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని హెచ్చరించారు.

బుక్కపట్నం : నిజాయితీ, నిబద్ధతకు సంకెళ్లు వేసి ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందని టిడిపి నాయకులు విమర్శించారు. టిడిపి నాయకులు చేతులకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



మడకశిరలో గుండుమల ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో పాల్గొన్న తెలుతుతమ్ముళ్లు

సామకోటి ఆదినారాయణ, కన్వీనర్ మల్లిరెడ్డి, సాకే యశోద నాయుడు, నాయకులు జంగం వెంకటరాముడు, బాలు, లావణ్యగౌడ్, సయ్యద్‌బాషా, గొర్ల కృష్ణ, షామీర్‌బాషా, వాజిద్, కేశవనాయుడు, సతీష్, మంజునాథ్, హరి పాల్గొన్నారు.

కదిరి టౌన్ : చంద్రబాబు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. ఆయనకు ఏదైనా హాని కలిగితే ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని, ఆయనను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

గుడిబండ : టిడిపి మండల కన్వీనర్ మద్దన కుంటప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, న్యాయవాది శివకుమార్ ఆధ్వర్యంలో ఆయన ఇంటి ఆవరణలో తెలుగుతమ్ముళ్లచేతులకు తాళ్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు జవనడుకు రంగా, ఉమేష్, లోకేష్, నిరంజన్, క్రిష్టప్ప, రుద్రమణి రవి, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో నాయకులు న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, కృష్ణమూర్తి, దాదు, మంజునాథ్, రఘుయాదవ్, జయకుమార్, శివ రుద్రప్ప, మంజునాథ్‌యాదవ్, తమ్మడేపల్లి హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలో టిడిపి శ్రేణులు, మహిళలు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. పెద్ద కమ్మవారిపల్లిలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. టిడిపి కార్యాలయం ముందు కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో చేతులకు తాళ్లు కట్టుకొని నిరసన తెలిపారు. కర్నాటక నాగేపల్లి, కోవెలగుట్టపల్లి, ఎనుములపల్లి, గోకులం, బ్రాహ్మణపల్లి, కప్పలబండ పంచాయతీల్లో నిరసన తెలిపారు.

ధర్మవరం టౌన్ : న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో భాగంగా స్థానిక కాలేజీ సర్కిల్‌లో టిడిపి శ్రేణులు చేతులకు నల్ల టవాళ్లతో సంకెళ్లు వేసుకుని నిరసన చేశారు. కొత్త చెరువులో నాలుగురోడ్ల కూడలిలో తెలుగుతమ్ముళ్లు చేతులకు నల్లరిబ్బన్ సంకెళ్లు వేసుకుని మానవహారంగా ఏర్పడి నినదించారు.

రొద్దం : పెనుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బికె.పార్థసారథి ఆధ్వర్యంలో రొద్దంలో పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చేతులకు తాడు, రిబ్బను కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : వైసిపి ప్రభుత్వ చేష్టలకు న్యాయదేవత సిగ్గు పడుతున్నట్లు ఉందని టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు. 'న్యాయానికి సంకెళ్లు' పేరిట టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గాంధీ విగ్రహం ముందు చేతులకు తాడు కట్టుకుని, మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌కుమార్, నాగరాజు, అంజినప్ప, అమర్నాథ్, రామాంజినమ్మ, హిదయ తుల్లా, పరిమళ, చంద్రమోహన్ యాదవ్, దర్గానవీన్ పాల్గొన్నారు.

మడకశిర : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆదివారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో టిడిపి శ్రేణులు చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ ముందు టిడిపి శ్రేణులు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలియజేస్తూ సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ



పెనుకొండలో పార్థసారథి ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

నినాదాలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు పార్థసారథిరెడ్డి, కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, నాయకులు నాగరాజు, కన్నా, కాంతరాజు, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, గోపాల్, తిమ్మరాజు, ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పట్టణంలో తెలుగుతమ్ముళ్లు చేతులకు తాళ్లు, రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అంటూ ధ్వజమెత్తారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేణు రాయల్, చౌడేశ్వరీ కాలనీ శ్రీనివాసులు అజంతుల్లా, మణిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సంకెళ్లతో నిరసన తెలపాలని టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఆదివారం రాత్రి చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం పై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వం కక్ష సాధింపులు ధోరణికి పాల్పడుతున్నదని అక్రమ కేసులు పెట్టి ఆయనను వేధిస్తున్నారు . రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకష్ణ టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు టిడిపి నాయకులు ప్రసాద్ సుధాకర్ లక్ష్మీనారాయణ శివప్రసాద్ ఆలకుంట శ్రీనివాసులు శివ నాయుడు శేషప్ప పెద్దన్న శ్రీనాథ్ వంశీ కిషోర్ సైకిల్ షాప్ బాబా షర్ఫుద్దీన్ బోయ రాజు గాజుల చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.